కథ

# జ్ఞాపిక

సాహిత్య ప్రకాశ్

"సిరిమల్లె పువ్వా.... సిరిమల్లె పువ్వా...
చిన్నారి చిలకమ్మా... నా వాడు ఎవరే... నా తోడు ఎవరే...
ఎన్నాళ్లకొస్తాడే..." అంటూ 'పదహారేళ్ల వయసు' చిత్రం లోని పాటను హమ్ చేస్తూ, డ్రెస్సింగ్ టేబుల్ ముందు నిల్చుని, తన అందానికి తుది మెరుగులు దిద్దుకుంటోంది జ్ఞాపిక.


ఆమెది పదహారేళ్ల దాటిన వయసు... హుషారైన మనసు...

ఆ పరువాల వయసులో ఉండే ఉల్లాసం, ఉత్సాహం ఆమెలో నిండుగా కనిపిస్తున్నాయి. మెండుగా కవ్విస్తున్నాయి.

మెరూన్ రెడ్ కలర్ శారీ, మ్యాచింగ్ బ్లౌజ్, గాజులూ....

ఆమె శంఖం లాంటి నునుపైన కంఠాన్ని గర్వంగా కౌగిలించుకున్నట్టుగా ఉన్న పగడాల జ్యూయెలరీ....

తన అందం తనకే ముద్దొచ్చేట్టుగా అనిపించి, ఎర్రటి పెదాలపై చిరునువ్వు కదలాడింది. తలంటుకుని వదులుగా వేసుకున్న జడ. అందులో ఓ అరవిరిసిన ముద్దమందారం.



అద్దంలో తనని తాను తృప్తిగా, గర్వంగా చూసుకుని –

"అబ్బా ఎంత అందంగా వున్నావే! నిన్ను కట్టుకోబోయే ఆ అదృష్టవంతుడెవరో!" అని తన ప్రతి బింబాన్ని పలకరిస్తుండగా కాలింగ్ బెల్ మోగింది.

"ఆ... వస్తున్నా...!" అంటూ మరోసారి అద్దంలో తనని ఎగాదిగా చూసుకుని, ఎదపైటని సరి చేసు కుని పరుగులాంటి నడకతో వచ్చి తలుపు తీసింది.

అంతే తీసింది తీసినట్టుగా స్థానువైంది.

ఎదురుగా మన్మథుడిలాంటి ఓ అపరిచిత యువకుడు చిరునవ్వుతో...

ఆ పై జ్ఞాపిక అందానికి ముగ్ధుడై నోటమాట రాక అవాక్కై చూస్తుండి పోం హడు.

"ఎ... ఎ... ఎవరు? ఏం... కావాలి...?" తడబాటుగా అడిగింది జ్ఞాపిక.

"మీ... మీరు... మీరే కావాలి..." తడబడ్డాడు ఆ యువకుడు.

"వ్వాట్...?" చక్రల్లాంటి కళ్లని మరింత పెద్దగా చేసి చూసింది జ్ఞాపిక.

"సా... సారీ అండీ... గది అద్దెకి కావాలి.... టూలెట్ బోర్డ్ చూసి వచ్చాను".

అతని తత్తరపాటుకి నవ్వాపుకోలేక పోయింది జ్ఞాపిక.

ఆమె అలా నవ్వుతోంటే తెల్లటి పలువరస తళుక్కున మధుర మనోహరంగా, మంత్ర ముగ్ధంగా వుంది ఆమె మోము.

"ఓసారి చూపిస్తారా?! ఐ మీన్... గదిని...!" మళ్లీ అదే తడబాటు యువకుడిలో....

మళ్లీ జ్ఞాపికది అదే నవ్వు ముత్యాలు జలజలా రాలినట్టు....

"ప్లీజ్... ఇప్పటికి నాలుగు వీధులు తిరిగానండీ... ఎక్కడా టూలెట్ బోర్డు కనిపించలేదు. ఇక్కడ చూసే సరికి ప్రాణం లేచి వచ్చినట్టయ్యింది. అద్దె ఎంతయినా పర్లేదు. గది ఎలా వున్నా పర్లేదు. వెంటనే చేరిపోతాను" బ్యాచులర్ భావనతో అన్నాడు.

"మేడ మీద ఒకే గది ఉంది. చిన్నదంటే చిన్నగా ఉంటుందండీ మరి..." అంది నవ్వాపుకుంటూ జ్ఞాపిక.

"ఏం పర్లేదండీ... గదిదే ముందండీ... మనసు విశాలంగా ఉండాలి గానీ...!" కొంచెం కొంటెగా నవ్వుతూ అన్నాడా యువకుడు.

ఆమె కూడా చిన్నగా నవ్వుతూ అతని కళ్లలోకి సూటిగా చూసింది.

అసలే చారడేసి కళ్లు... అదనపు ఆకర్షణగా కాటుక దిద్ది ఉన్నాయి.

ఆ చూపుల్లో అతని చూపు చిక్కుకుంది. మనసులో తొలకరి జల్లులు కరిశాయి.

"ఇంట్లో మమ్మీ డాడీ లేరు. సాయంత్రం వస్తారు. మీరు అప్పుడు రండి" అంటూ తలుపు మూయబోయింది జ్ఞాపిక.

"సా.... సౌందర్య గారూ.... వన్ మినిట్..."

మూయబోతోన్న తలుపు తెరచి అతని వైపు

ఒకింత వయ్యారంగా చూస్తూ ''నా పేరు సౌందర్య కాదు. జ్ఞాపిక''.

''ఓహ్.... బ్యూటిఫుల్ నేమ్... రియల్లీ... నేనెప్పుడూ ఈ పేరు విన్లేదండీ... ఇఫ్ యూ డోట్ మైండ్... మీ అందానికి మీ పేరు ఓ సౌందర్య జ్ఞాపిక...'' చొరవగా అన్నాడు.

అతని ప్రశంసకి ఆమె బుగ్గల్లో మందారాలు విచ్చుకున్నాయి. కళ్లలో సిగ్గు దొంతరలు...

పరువంలో పాలమీగడలా ఉన్న ఓ అమ్మాయికి, వయసులో పంచదారలా ఉన్న ఓ అబ్బాయి ఇచ్చేప్రశంస... ఎంత ఆనందపరవశాన్ని యిస్తుందో అంత పారవశ్యాన్నీ లోలోపలే అనుభవిస్తోంది జ్ఞాపిక.

''ప్లీజ్ జ్ఞాపిక గారూ....! ఒక్కసారి గదిని చూపించండి. సాయంత్రం అంటే ఆఫీస్‌లో కుదరదు''.

మళ్లీ అదే చూపు... అదే నవ్వు.

''కాదనకండీ... ఒక్కసారి గది చూసి వెంటనే జాయినైపోతాను. కావాలంటే ఆర్నెల్ల అద్దె అడ్వాన్స్‌గా పే చేస్తాను'' బతిమాలుతున్న ధోరణిలో యువకుడు.

''అంతక్కర్లేదు లెండి... అయినా గది మీకు నచ్చడం అటుంచి, ముందు మీరు మా డాడీకి నచ్చాలి కదా...!'' కొంచెం కళ్లగరేస్తూ చిలిపిగా అంది జ్ఞాపిక.


''ఏంటండీ అలా అనేశారు. నేను మీకు నచ్చితే, మీరే ఎలాగోలా మీ డాడీకి రెకమెండ్ చేయండి. మీ రుణం ఉంచుకోను లెండి....'' చటుక్కున అనేశాడు.

''ఏంటీ... లంచమిస్తారా?!''

''జ్ఞాపిక గారూ ప్లీజ్.... ఆఫీస్‌కు టైమౌతోంది...''

అందమైన ముఖం, తెల్లని మేని చాయ, ఉంగరాల జుత్తు, మగసిరికి ప్రతీకలా వొత్తయిన మీసం, మత్తయిన కళ్లు, గమ్మత్తయిన మాట తీరు... అపరిచిత వ్యక్తి అయినప్పటికీ జ్ఞాపిక ఆ క్షణాల్ని బాగా ఎంజాయ్ చేస్తోంది.

''సరే... మెట్లెక్కి పైకి వెళ్లండి. నేను 'కీ' తీసుకొస్తాను'' అని



పక్కకి తప్పుకుంది.

''చాలా థాంక్సండీ!'' అంటూ మేడ మెట్ల వైపు కదిలాడు యువకుడు.

***

చిన్న గది... గది ముందు కొంచెం పెద్దగా ఉన్న ఖాళీ స్థలం. పక్కనే ఉన్న కొబ్బరి చెట్ల మీద నుంచి వచ్చే చల్లనిగాలి. ఆ గది, వాతావరణం ఆ యువకుడికి బాగా నచ్చింది.

''ఎలా ఉందండీ....!'' ఓరగా చూస్తూ అడిగింది జ్ఞాపిక.

''మీలాగే అందంగా ఉందండీ!''

''అవునా...? అయితే అద్దె కూడా నాలాగే అందంగా ఉంటుంది మరి''.

''ఎంతయినా పర్లేదండీ.... ఇంత అందాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మిస్ చేసుకోను''

''రియల్లీ...!'' మళ్లీ అదే చూపు, అదే నవ్వు.

జ్ఞాపిక చూపు, నవ్వు మదనుడిశరాల్లా అతని హృదయాన్ని తాకుతూ అతలాకుతలం చేస్తున్నాయి.

''అద్దె ఎంతండీ?'' అడిగాడు.

''అదేంటండీ... ఎంతయినా పర్లేదన్నారు..?''

''అఫ్‌కోర్స్... కానీ..''

''ఎంతని చెప్పమంటారు?!'' అడిగింది.

''ఓ పదివేల రూపాయల జీతగాడ్ని... ఇంకా పెళ్లి కావలసిన వాడ్ని... బరువు బాధ్యతలు ఉన్న వాడ్ని... కాస్త చూసి చెప్పండీ...!''

''ఎవర్నీ...?! మిమ్మల్నా...?!'' మళ్లీ అదే చూపు, అదే నువ్వు ఆమె అందంతో, మాట తీరుతో నవ్వుతో అతని మతిపోతోంది.

అపరిచిత వ్యక్తి, కొత్త పరిచయం, పైగా వయసులో ఉన్న కుర్రాడు...

అవేవీ పట్టించుకోవడం లేదు జ్ఞాపిక. ఆ వయసు అలాంటిది మరి.

''అద్దె నెలకి పదిహేను వందలు. కరెంట్, వాటర్ బిల్ కలిపి రెండు వేలు...''

''పర్లేదండీ... ఇదిగో ఈ అయిదువేలు అడ్వాన్స్‌గా ఉంచుకోండి...'' అంటూ పర్స్ లోంచి తీసి ఆమెకి ఇవ్వబోయాడు.

''ఆ... ఆ... ఇప్పుడు కాదు. ఈవెనింగ్ మీరొచ్చాక, డాడీ మిమ్మల్ని నచ్చాక... అప్పుడిద్దరు గానీ...''

''మళ్లీ ఇదేంటండీ...! నేను చాలామంచి వాడ్నండీ... నాకెలాంటి దురలవాట్లు లేవు. చెడు స్నేహాలు లేవు. అర్ధరాత్రి, అపరాత్రులు దాకా బయట తిరగకుండా ఏడు గంటలకంతా బుద్ధిగా ఇంటికొచ్చేస్తాను. అలాగే ఎవరి విషయాల్లోనూ తలదూర్చను. ఉన్నా కూడా లేనట్టే ఉంటాను. అయినా నేను చెప్పడ౦ ఎందుకండీ... ముందు ముందు మీరే చూస్తారు గా...!''

''అబ్బో... మీకు మీరె చాలా కాండక్ట్ సర్టిఫికెట్స్ ఇచ్చుకున్నారే...?''

''ఆ... కావాలంటే కర్నూల్‌లో నేను చదివిన సిల్వర్ జూబ్లీ కాలేజీలో నా గురించి ఎంక్వయిరీ చేయండి...'' అమాయకంగా అన్నాడు.

''అలాంటివేం అక్కర్లేదు గానీ... డాడీకి నేను చెప్తాను. కానీ ఫార్మల్‌గా సాయంత్రం కాక పోయినా రాత్రయినా డాడీని కలవండి. అడ్వాన్స్ కూడా అప్పుడే ఇవ్వండి'' సిన్సియర్‌గా చెప్పింది జ్ఞాపిక.

''అబ్బా.... చాలా థాంక్సండీ...!''

''దేనికి...?!''

''మీరింత అందమైన మనసున్న వారనుకో లేదు. రియల్లీ ఐయామ్ వెరీ లక్కీ....!''

''అదృష్టం సంగతి దేవుడెరుగు కానీ ఇంతకీ మీపేరేంటీ?!''

''వల్లభ...!''

''వ.... లబ... లబ....! ఇదేం పేరూ....?!''

''వెరైటీగా లేదాండీ...?!''

''సో... సో...!''

''అయితే మీకు నచ్చలేదన్న మాట. ఏం పర్లే దండీ... మీకు నచ్చిన ఏ పేరుతోనైనా పిలవండీ...''

''పెంచలయ్య... మీకు ఓకేనా?!''

''ఆc...!''

పగలబడి నవ్వుతోంది జ్ఞాపిక. ఆమె అలా ఒళ్లు తెలియని స్థితిలో నవ్వుతోంటే ఎదపైని పైట కొంత స్థాన భ్రంశం చెంది ఎత్తులు ఎగసెగసి పడు తున్నాయి.

అమాంతం ఆమెని గట్టిగా హత్తుకోవాలన్నంత కోరిక వల్లభలో.... కానీ అలా చేస్తే మొదటికే మోసం వస్తుందని... 'స్లో అండ్ స్టడీ విన్స్ ది రేస్' అన్న ఫార్ములా గుర్తు చేసుకున్నాడు.

''సారీ... జస్ట్ జోక్ చేశానంతే...!'' నవ్వుని కంట్రోల్ చేసుకుంటూ అంది.

''పర్లేదండీ... అయినా మీరింత సరదాగా, కలు పుగోలుగా ఉంటారనుకోలేదు. మరోసారి అంటు న్నాను నేను అదృష్టవంతుడ్ని అని'' అన్నాడు వల్లభ.

''మరీ అంత ఫీలవకండి. నేనెంత కలుపుగో లుగా వుంటానో, కోపమొస్తే అంత కఠినంగా కూడా ఉంటాను''.

''ఎట్టి పరిస్థితుల్లోనూ మీకు కోపం తెప్పించేలా ప్రవర్తించను. ప్రామిస్...!'' అంటూ ఆమె చేతిలో చేయి వేయబోయి సడెన్‌గా ఆగిపోయాడు.

అది గమనించి లోలోపలే నువ్వుకుంది జ్ఞాపిక.

''సంతోషించాం గానీ... పదండి నాకవతల బోల్డంత పనుంది'' ఇద్దరూ ముందుకు కదిలారు.

''నిజం చెప్పనాండీ... మీరు చీరలో అందమైన ఉద్యాన వనంలో అరవిరిసిన ఎర్ర మందారంలా ఉన్నారు. కానీ...!'' అని ఆగిపోయాడు వల్లభ.

''ఆ... కానీ...?!''

''జడని ఇలా వదులుగా వేయకుండా టైట్‌గా వేసి చివర్న జడ కుప్పెలు పెట్టుకుని, కనకాంబరాల మాల తురుముకుని వుంటే ఇంకా అద్భుతంగా ఉండేది...!''

ఆ కాంప్లిమెంట్‌ని పాజిటివ్‌గా రిసీవ్ చేసుకున్నప్ప టికీ కావాలని నెగిటివ్‌గా, సూటిగా చూసింది జ్ఞాపిక.

''సారీ... జస్ట్ నా ఫీలింగ్ అంతే...! కోప్పడకండి ప్లీజ్...!''

మళ్లీ ముత్యాలు జలజలా రాలినట్టు నవ్వింది జ్ఞాపిక.

***

జ్ఞాపిక... పేరు... నవ్వు... నడక .... చూపు... మాట...

అన్నీ అద్భుతమే...! అసలు జ్ఞాపికే ఓ మధుర మైన జ్ఞాపకం.

ఆ గదిలో చేరిన రాత్రి ఎంతకీ నిద్ర పట్టడం లేదు వల్లభకి...

అతని కళ్ల ముందు మోహనాంగి జ్ఞాపికే మెద లుతోంది...

ఒక రవివర్మ చిత్రంలా... ఒక రవికిరణ జ్వాల నంలా... నిజం... జ్ఞాపికని చూసిన తొలి చూపు లోనే వల్లభ మనసు ఆమె వశమైంది.

''పది గంటలకంతా ముసుగుదన్ని పడుకునే తనలో ఈ అలజడి ఏంటి?! అలలా రేగిన ఈ కాంక్ష ఏంటీ!?

తను ఎంతో మంది అమ్మాయిల్ని చూశాడు చాలా దగ్గరగా...

తననీ ఎంతో మంది అమ్మాయిలు చూశారు చాలా ఆశగా...

కానీ... ఎన్నడూ కలగని ఈ వింత స్పందన లేంటీ?! ఈ విరహపు గిలిగింతలేంటీ?!''

అలా స్వగతంలో గతాన్ని నెమరువేసుకున్న వల్లభకి తను జ్ఞాపికను ప్రేమిస్తున్నట్టు అవగత మైంది.

''ఐ లవ్ యూ జ్ఞాపికా...!'' అని ఆర్తిగా, ఆనం దంగా పైకి అనేసి దుప్పట్లోకి తలదూర్చాడు ఆమెని కమ్మని కలగా రమ్మని...

***

సాయంత్రం...

కాలేజ్ నుంచి ఇంటికి బయల్దేరిన జ్ఞాపిక బస్టాం డ్‌లో ఫ్రెండ్స్‌తో నిలుచునుంది.

ఫ్రెండ్స్ వెళ్లే బస్సు రావడంతో వాళ్లు వెళ్లి పోయారు.

జ్ఞాపిక ఇప్పుడు ఒంటరిగా మిగిలింది. తన ఎత్తైన ఎదలను పుస్తకాలతో అదుముతూ అటూ ఇటూ పచార్లు చేస్తోంది. ఆమె అలా నడుస్తోంటే పిరుదు లపై పొడవాటి జడ లయబద్ధంగా నర్తిస్తోంది.

ఆమె కెందుకో వల్లభ గుర్తుకొచ్చాడు. ఉన్న పళంగా ఊడిపడి తనని బైక్‌మీద తీసుకెళ్తే బావుణ్ణు... అనుకుంది.

అనుకున్నదే ఆలస్యం బైక్‌తో ప్రత్యక్షమయ్యాడు వల్లభ.

ఆశ్చర్యం... ఆనందం... కలగలపిన భావనలో జ్ఞాపిక అవాక్కైంది.


''హాయ్ జ్ఞాపిక గారూ...'' పలకరించాడు సమ్మోహనమైన చిరునవ్వుతో వల్లభ.

''హా...య్...!'' కాస్త తేరుకుని అంది జ్ఞాపిక.

''ఏంటండీ... అలా ఆశ్చర్య పోతున్నారు?! మీ మనసులోని భావన నాకెలా తెలిసిందనా...?!''

''భా... వ... నా... ఏ... ఏంటదీ..?'' జ్ఞాపికలో చిన్న తడబాటు..

''అబ్బా... ఆడవాళ్లతో వచ్చిన చిక్కే ఇది. వాళ్ల



కంటే అందంగా అబద్ధాలాడతారు. మీ గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి... మీరిప్పుడు నన్ను తలచుకోలేదూ?! నా రాకని కోరు కోలేదూ...?!'' చాలా సూటిగా ఆమె కళ్లలోకి చూస్తూ అడిగాడు వల్లభ.

మగాడి మెస్మరైజింగ్ చూపులో చిక్కుకున్న, ఏ ఆడపిల్లకైనా కలిగే సహజమైన సిగ్గు జ్ఞాపికలో ముంచుకొచ్చింది.

తల వంచుకుని కుడి కాలి బొటన వేలుతో నేల మీద రాస్తూ నిల్చుంది.

అదో అందమైన భంగిమ.... ఆ భంగిమలో ఆమె జ్ఞాపికలా లేదు.

ఓ సమ్మోహన గీతికలా... ఓ జలతారు దీపికలా.... అంతకి మించి ఓ అపురూపమైన అభిసారికలా ఉంది.

ఆమె అలా బొటనవేలితో నేలను రాస్తోంటే నడుం ఒంపులో ఊరించే చిన్న ముడత... ఆ ముడతలో భానుడి సంధ్యాకిరణం పడి తటిల్లతలా తళుక్కుమంది. వల్లభ వెన్నులో వణుకు పుట్టింది. అది చలివణుకు కాదు... విరహపు వణుకు...

నెమ్మదిగా ఈ లోకంలోకి వచ్చాడు.

''రండి వెళ్దాం...'' అన్నాడు.

జ్ఞాపిక కదలలేదు... కదలాలనిపించక కాదు.. కన్నె వయసు బిడియంతో...

''పర్లేదు రండి...!'' రెట్టించాడు వల్లభ.

అతని శరీరం ఆమె స్పర్శ కోసం ఆరాట పడుతోంది.

ఆమె చేతి వేళ్లు అతన్ని ముట్టుకొనేందుకు వెంపర్లాడుతున్నాయి.

ఇద్దరిలో ఏవో తెలియని వలపువైనాలు.. కోర్కెల రెక్కలు తొడిగిన మైనాలు...

ఇక ఆలస్యం చేస్తే వెళ్లిపోతాడనుకుందేమో... వెంటనే బైక్ వెనుక ఎక్కి కూర్చుంది.

''థాంక్యూ...!'' అని ముందుకు కదిలాడు విజయగర్వంతో వల్లభ.

ఇద్దరికీ అలా బైక్ మీద వెళ్లడం ఓ తీయని అనుభవం.

మేఘాలలో తేలిపోతున్న ఫీలింగ్...!

బైక్ చిన్న కుదుపుకి గురైంది. అంతవరకూ అతన్ని తాకకుండా అతి జాగ్రత్తగా కూర్చున్న జ్ఞాపిక ఒక్కసారి తనని తాను బాలెన్స్ చేసుకోవడం కోసం తన కుడి చేయిని అతని కుడి భుజం మీద వేసింది.

ఆ స్పర్శ... ఆ తొలి స్పర్శ... ఆ పరువపు స్పర్శ....

వల్లభలో ఎలక్ట్రికల్ షాక్ తగిలినట్టు నరాలన్నీ జివ్వుమన్నాయి.

ఆమె సడన్‌గా అతని భుజంపై నుంచి చెయ్యి తీసేసింది.

''ఏం పర్లేదండీ... ఎందుకంటే ఈ రోడ్డు అంత బావుండదు. మళ్లీ మీరు స్లిప్ అవకుండా ఉండేందుకని చెప్తున్నా..!''

అతను అన్నదే తడవు మంత్రించినట్టుగా తన చేయిని అతని భుజంపై వేసింది. అది అతనికెంతో హాయిగా, ఆనందంగా ఉంది. ఆమెదీ అదే స్థితి.

''థాంక్స్...!'' అని వెనక్కి తిరిగాడు.

అంతే బైక్ మళ్లీ అదుపు తప్పింది. ఒక్క కుదుపు... సడెన్ బ్రేక్ వేశాడు.

జ్ఞాపిక ఎత్తులు అతని వీపు భాగాన్ని మెత్తగా, మత్తుగా ముద్దాడాయి.

వెన్నుద్వారా సరఫరా అయిన ఆ స్పర్శ నరాల గుండా శరీరాన్ని ఆవహించింది. వల్లభ అణువణువులో విరహపు ఆవిరులు...

''అబ్బా... ఏంటండీ ఈ స్పీడు... కాస్త నెమ్మదీ!'' అంది.

''ఇందాకే చెప్పాను కదండీ... రోడ్డు బాలేదనీ...''

''అయితే...?!''

''ఓ పని చేయండి. ఓ చేయిని నా భుజం మీద, మరో చేయిని నా నడుం చుట్టూ వేసి కూర్చోండి. అప్పుడు మీకే భయం ఉండదు''.

జ్ఞాపిక వైపు నుంచి ఎలాంటి ప్రతిస్పందన లేదు.

జ్ఞాపిక వక్షోజాలు టెన్షన్‌తో ఎగసిగసిపడుతూ అతన్ని అందమైన అనుభవానికి ఆహ్వానం పలుకుతున్నాయి. ఆమె లేలేత పెదాల్లోని మధురామృతాన్ని జుర్రుకోవాలని తాపత్రయ పడుతున్నాడు వల్లభ. అతనికి ఆ అవకాశం ఇవ్వకుండా ముఖాన్ని అటూ ఇటూ తిప్పుతూ తప్పించుకోడానికి ఆమె యత్నిస్తోంది. అతను అంతకంతకీ రెచ్చిపోతూ ఆమెని ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు.

''తప్పుగా అనుకోకండి... ప్లీజ్..!''

అతను అంత ప్రేమగా, ఆప్యాయంగా చెప్తోంటే జ్ఞాపిక ఆగలేక పోయింది.

అమాంతం ఓ చేయిని అతని నడుం చుట్టూ వేసి, మరో చేయిని అతని భుజం మీద వేసి 'ఈ మనిషి నా సొంతం' అన్నంత ధీమాగా కూర్చుంది.

అంతే... రెట్టించిన ఉత్సాహంతో వందకి మించిన స్పీడ్‌తో బైక్‌ని ముందుకి ఉరికించాడు వల్లభ.

''ఏయ్... స్లో... ప్లీజ్...'' అంటూ బెదురుతూ ఈసారి తన రెండు చేతుల్ని అతని నడుం చుట్టూ వేసి గట్టిగా హత్తుకుంది జ్ఞాపిక.

వలపు నిషాలో ఉన్న వలభ మరింత వేగం పెంచాడు. అతని గుండె వేగమూ పెరిగింది.

ఎదురుగా వస్తోన్న వెహికల్‌ని తప్పించబోయి బైక్‌ని ఓ చెట్టుకి గుద్దాడు.

ఇద్దరూ ఎగిరి కిందపడ్డారు. ఒకర్నొకరు గట్టిగా పట్టుకుని దొర్లుకుంటూ లోయలోకి జారిపోయారు.

''నో...!'' అంటూ గట్టిగా అరుస్తూ నిద్రలోంచి లేచి కూర్చుంది జ్ఞాపిక.

ఆమెకి ముచ్చెమటలు పోశాయి. గుండెలు ఎగిసెగసి పడుతున్నాయి.

అదంతా నిజం కాదని ఓ కల అని తెలుసుకునేందుకు ఆమెకి కొన్ని క్షణాలు పట్టాయి.

'కలలో కొచ్చినవాడు కట్టుకోబోయే వాడవుతాడు...' అని ఫ్రెండ్ వినీత చెప్పిన మాటలు గుర్తుకొచ్చి జ్ఞాపిక మురిసిపోతూ ముసిముసిగా నవ్వుకుంది.

***

జ్ఞాపిక వాళ్లింట్లో వల్లభ అద్దెకి దిగి అప్పుడే ఆర్నెల్లయిపోయింది.

'మీరు' నుంచి 'నీవు'లోకి దిగారిద్దరూ..

ప్రేమలో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ముందుకు దూసుకెళ్తున్నారు.

ఓ రోజు...

జ్ఞాపిక పెళ్లి సంబంధాల గురించి ఆమె తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్నారు.

తన గదిలో కూర్చుని చదువుకుంటున్నట్టు నటిస్తూ వారి మాటల్ని వింటోంది జ్ఞాపిక.

తన చిన్ననాటి స్నేహితుడి కొడుక్కి జ్ఞాపికనిచ్చేందుకు ఏనాడో మాట తీసుకున్నాననీ... అబ్బాయిని వెతికే శ్రమ తమకి తగ్గిందనీ... నిశ్చింతగా ఉండమని తల్లితో చెప్పాడు జ్ఞాపిక తండ్రి.

జ్ఞాపిక కళ్ల ముందు వల్లభ మెదిలాడు.

అతని చిలిపి చేష్టలూ, వలపు ముచ్చట్లు గుర్తుకొచ్చాయి.

అతని సాన్నిహిత్యం ఆమెకో ఆనంద పరవశం... అనుభూతి పరిమళం...

అంతలా పెనవేసుకు పోయింది వారి ప్రణయ బంధం.

అతన్ని భర్తగా ఊహించుకుని ఆమె ఎన్నెన్నో కలలుకంది.

అవన్నీ, ఇప్పుడు తండ్రి మాటలతో తుడిచి పెట్టుకుపోబోతున్నాయి.

జ్ఞాపిక హృదయం బాధతో బరువెక్కింది. ఆమెకి తెలియకుండానే కళ్లలోంచి కన్నీళ్లు చెక్కిళ్ల పైకి జారాయి.

వల్లభకి తను దూరమై పోతున్నానన్న భావన లావాలా గుండెలోతుల్లో కదులుతోంటే ఆ బాధ అనిర్వచనీయం...

''వ... ల్ల...భ... ఐ... మి.... స్.... యూ...!'' అంది స్వగతంగా, అశ్రుపూరితంగా...

***

మర్నాడు పోస్ట్‌లో జ్ఞాపిక తండ్రి, తన చిన్ననాటి స్నేహితుడి దగ్గర నుంచి ఓ లెటర్ అందుకున్నాడు. కవర్‌ని చించి అందులో ఉన్న కాబోయే అల్లుడి ఫొటోని ఆత్రంగా చూడాలను కున్నాడు. కానీ అది చేజారి కింద పడింది. వంగి అందుకున్న అతను సంభ్రమాశ్చర్యాలకి గురయ్యాడు. ఆ ఫొటోని తదేకంగా చూస్తూ ''వల్లభా...!'' అని

అసంకల్పితంగా పైకి అనేశాడు.

మేడ మీద అబ్బాయే తన స్నేహితుడి కొడుకున్న విషయం తెలిసి... జ్ఞాపికకిది ఊహించని పరిణామం... కానీ ఊహలకీ,,, ఊసులకీ ప్రణయ సరాగం.

ఆమె హృదయం కోటివీణలు మీటినట్టయ్యింది.

అలవి కాని ఆనందంతో గాలిలో తేలిపోతున్న అద్భుతమైన అనుభూతి.

వల్లభ... తన వాడు... తన సొంతం... ఆ ఊహే ఆమెని ఓ చోట కూడా నిలువనివ్వడం లేదు.

చేతిలో ఉన్న వల్లభ ఫొటోని ముద్దుపెట్టుకుంటూ ''ఆఫీసు నుంచి రావోయ్... నీ సంగతి చెప్తాను..'' అంది లోగొంతుకతో...

***

అప్పుడే స్నానం చేసి ఒంటికి టవల్ చుట్టుకొని బాత్రూమ్‌లోనించి గదిలోకి వచ్చాడు వల్లభ. అద్దం ముందు అర్ధనగ్నంగా నిలబడి ఒంటికి పౌడర్ రాసుకుంటున్నాడు. ఇంతలో పల్చటి నైటీలో మెల్లగా, తన అందెల సవ్వడి వినిపించకుండా సుతారంగా అడుగులు వేస్తూ వల్లభని చేరుకుంది జ్ఞాపిక. ఆమె రాకని గ్రహించి కూడా తెలియనట్టు నటిస్తూ అతను తల దువ్వు కుంటున్నాడు. వెనుక నుంచి వచ్చి ఠక్కున అతని కళ్లు మూసింది జ్ఞాపిక.

''ఏయ్... ఎవరిది?'' అంటూ తన రెండు చేతుల్ని వెనక్కి పెట్టి వచ్చిన వ్యక్తిని పోల్చుకోడానికన్నట్టు ఆమె పిరుదుల్ని, నడుముని స్పృశిస్తున్నాడు వల్లభ. పల్చటి నైటీ కావడంతో ఆమె శరీర భాగాలన్నీ అతనికి మెత్తగా తాకుతున్నాయి. అతనిలో కాంక్ష రాజుకుంటోంది.

అతని చేతివేళ్ల స్పర్శ ఆమెకి చక్కిలిగింతలు పెడుతోంటో ! లకిలమని నవ్వుతూ చేతుల్ని తీసివేసింది.

కళ్లు నులుపుకుంటూ, ఏమీ తెలియనట్టూ ఇటు తిరిగాడు వల్లభ.

అతన్ని అర్ధనగ్నంగా చూసి జ్ఞాపిక, ఆమెని సిల్క్ నైటీలో చూసి వల్లభ మంత్ర ముగ్ధులయ్యారు.

ట్రాన్సపరెంట్ సిల్క్ నైటీలో ఆమె పరువాల పొంగులు తన్నుకొస్తున్నట్టు కనిపిస్తూ, అతన్ని పిచ్చెక్కిస్తున్నాయి.

ఆమె శరీరం మీద నుంచి శాండిల్ పరిమళం, అతని బాడీని అంటుకున్న పౌడర్ గుభాళింపు గదంతా గమ్మత్తుగా వ్యాపించింది.

మగసిరికి ప్రతీకలా ఉన్న అతని ఎక్సర్‌సైజ్ బాడీని చూసి జ్ఞాపిక గొంతు తడారిపోయింది కోరికతో....

విరహంతో ఆమె రక్తం వేడెక్కుతోంది.

అతని ఒంట్లో సునామీ సంచలనం.

కాసేపలా ఇద్దరూ ఒకర్నొకరు అవాక్కై చూస్తుండి పోయారు. మాటలు లేని మౌనం... కానీ వారి గుండెల్లో వింత అలజడి....

''ఏయ్... ఏంటిలా వచ్చావ్?! పరాయి మగాడి గదిలోకి వచ్చేటప్పుడు డోర్ నాక్ చేయడం తెలీదూ...?!'' ఏం మాట్లాడాలో తెలీక, కోరికను కంట్రోల్ చేసుకుంటూ అన్నాడు వల్లభ.

''నువ్వు పరాయి మగాడివేం కాదు. నా కాబోయే మొగుడివి కావాలంటే ఇటు చూడు...!'' అంటూ తన చేతిలో వున్న వల్లభ ఫొటోని చూపిస్తూ కవ్వించింది జ్ఞాపిక.

''ఏయ్... నా ఫొటో నీ దగ్గరికెలా వచ్చింది?!''

''తోకలేని పిట్ట తీసుకొచ్చింది...!''

''ఏంటీ....?!''

''అంత నటించక్కర్లేదమ్మా.... నీకు అన్నీ తెలుసు... కావాలనే తెలివిగా మా ఇంట్లో గదిని అద్దెకి సంపాదించి, నా మదిని దోచుకున్నావ్... ఇప్పుడు మీ నాన్నతో మన పెళ్లి రాయబారానికి ఈ ఫొటో పంపించావ్... దొంగా...?!'' అంటూ చిలిపిగా, అల్లరిగా అతని గుండెలపై సుతారంగా గుద్దింది.

వల్లభ పగలబడి నవ్వాడు.

''దొంగ నేను కాదు... నువ్వే... నీ అందచందాలతో మత్తెక్కిస్తూ నా మనస్సుని కొల్లగొట్టావ్...?!''

''ఆహా... పాపం... తమరు చాలా అమాయకులు కద... నోట్లో వేలు పెట్టినా కొరకరు...'' కొంచెం వ్యంగ్యంగా అంది జ్ఞాపిక.

''ఓసారి పెట్టి చూడు మరి...!'' అంటూ ఆమె చేయి పట్టుకుని అమాంతం గుండెలకి హత్తుకున్నాడు వల్లభ.

''ఏయ్ వల్లభా... ఏంటిది...?! వదులు...!'' విదిలించుకునే ప్రయత్నం చేస్తోందామె.

''ఆదీ... దీన్ని 'కౌగిలింత' అంటారు. సరసంలో ఇది ఒకింత మాత్రమే. ఇంకా చాలా ఉంది. చూపించమంటావా?!'' అంటూ ఆమె పెదాల్ని తన పెదాలతో అందుకోబోయాడు.

''వల్లభా... ప్లీజ్... నాకు భయంగా ఉంది''.

''కాబోయే భర్తతో రొమాన్స్ చేయడానికి భయం దేనికీ?! ఈ టైమ్‌లో ఉండాల్సింది భయం కాదు. బలీయమైన కోరిక...'' అంటూ ఆమెని ఎత్తుకుని బెడ్‌మీదకి వేసేశాడు. ఆమెకి లేచే వ్యవధియివ్వకుండా వేటాడే పులిలా విరుచుకుపడ్డాడు.

జ్ఞాపిక వక్షోజాలు టెన్షన్‌తో ఎగసెగసిపడుతూ అతన్ని అందమైన అనుభవానికి ఆహ్వానం పలుకుతున్నాయి.

ఆమె లేలేత పెదాల్లోని మధురామృతాన్ని జుర్రుకోవాలని తాపత్రయ పడుతున్నాడు వల్లభ. అతనికి ఆ అవకాశం ఇవ్వకుండా మొహాన్ని అటూ ఇటూ తిప్పుతూ తప్పించుకోడానికి ఆమె యత్నిస్తోంది.

అతను అంతకంతకీ రెచ్చిపోతూ ఆమెని ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. కుడిచేత్తో ఆమె నైటీని నెమ్మది నెమ్మదిగా కొంచెం కొంచెం పైపైకి తొలగిస్తున్నాడు. తెల్లగా నిగనిగలాడుతోన్న ఆమె కాళ్లని చూసి వల్లభ మరింత ఉద్వేగానికి లోనయ్యాడు.

దిక్కుతోచని స్థితిలో అతనికింద చిగురుటాకులా వణికిపోతోంది జ్ఞాపిక.

బుసకొట్టే నాగులా ఉన్నాడు వల్లభ. తను ఓడిపోయే క్షణాలు దగ్గర పడుతున్నాయని ఆమెకి అర్థమవుతోంది. హఠాత్తుగా ''డాడీ...!'' అంటూ పిలిచింది.

నిజంగా ఆమె తండ్రి వచ్చాడేమోనని గబుక్కున ఆమె మీద నుంచి లేచాడు వల్లభ.

చటుక్కున లేచి పగలబడి నవ్వుతూ తలుపు దగ్గరికి పరిగెత్తింది జ్ఞాపిక.


''ఏయ్... నిన్నూ...!'' అని ఆమె వైపు వెళ్లబోయాడు వల్లభ.

''నువ్విప్పుడు నన్నేమీ చేయలేవు... వ్వె వ్వె వ్వె..'' అని చిలిపిగా వెక్కిరించింది జ్ఞాపిక.

''నీ సంగతి ఇప్పుడు కాదు... ఫస్ట్ నైట్ చెప్తా...'' అని వేలు పెట్టి హెచ్చరిక చేశాడు వల్లభ.

ముసిముసిగా నవ్వుతూ కిందకు పరుగులు తీసింది జ్ఞాపిక.

*




చిరునామా:
సాహిత్య ప్రకాశ్
**16-7-813/6, వినాయక వీధి,**
**న్యూమలక్‌పేట, హైదరాబాద్ - 500 024**
**ఫోన్: 9440289176**